జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 04 ఫిబ్రవరి 2026 పేజీలు : 14

2 లో..



ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లు

# సీఎం పర్యటన ఏర్పాట్లు ఎలాంటి
# లోటుపాట్లు ఉండొద్దు

**- కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లా ఎస్పీతో కలిసి ఏర్పాట్ల పరిశీలన**



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 03,( ప్రజాజ్యోతి ):**

ఈ నెల 4 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్ల లో ఎలాంటి లోటుపాట్లు ఉండొద్దని అధికారులను ఆదేశించారు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, మంగళవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి మిర్యాలగూడ మండలం గూడూరు వద్ద జరుగుతున్న ...మిగతా 2లో

2 లో..



## నల్లగొండ కు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

నల్లగొండ లోని కేబిఆర్ క్యాంపు కార్యాలయంలో నల్లగొండ నగర పాలక సంస్థ కార్పోరేటర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు. శాసనమండలి సభ్యులు మంకెన కోటి రెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి లు బీఫాంలు అందజేశారు.

## హాలియా 10వ వార్డు ఏకగ్రీవవం

**- కౌన్సిలర్‌గా పిల్లి చంద్రకళ**

**హాలియా,ఫిబ్రవరి03(ప్రజా జ్యోతి)**

మున్సిపల్ ఎన్నికల బరిలో హాలియా మున్సిపాలిటీలోని10వ వార్డు ఏకగ్రీవమైంది. ఈ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన పిల్లి చంద్రకళ ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు అధికారికంగా ప్రకటించారు. వార్డులో నామినేషన్లు దాఖలు చేసిన బీఆర్ఎస్ బీజెపి పార్టీ ల అభ్యర్థులందరూ తమ నామినేషన్లను ఉపసంహరించుక ోవడంతో చంద్రకళ ఎన్నిక సుగమవ్ైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి పార్టీ నాయకులు ఆమెను శాలువా కప్పి ఘనంగా సన్మానిం చారు. వార్డు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా,అభివృద్ధి పనుల్లో అగ్రభాగాన నిలుపుతానని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



# పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ

- అన్ని పోలింగ్ స్టేషన్లకు అవసరమైన పోలింగ్ సిబ్బంది
- మొత్తం 1713 మంది పోలింగ్ సిబ్బంది
- రాండమైజేషన్ విధానం అత్యంత కీలకం
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్

2 లో..





# ఫలించిన వ్యూహం..

## ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల ఉపసంహారణ..!

వార్త 8లో

# ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా ప్రత్యేక పార్కింగ్ స్థలాల ఏర్పాటు చర్యలు**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 03,( ప్రజాజ్యోతి ):**

నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మిర్యాలగూడ పర్యటనను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయసంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. మంగళవారం సభాస్థలి వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్, సభా



ప్రాంగణం, వీఐపీ పార్కింగ్, పబ్లిక్ పార్కింగ్ ప్రాంతాలు, రాకపోకల మార్గాలను స్వయంగా పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా బందోబస్తు నిర్వహణకు ఇద్దరు అడిషనల్ ఎస్పీలు,10 మంది డీఎస్పీలు, 40 మంది సీఐలు,130 మంది ఎస్సైలు,ఇతర పోలీస్ సిబ్బందితో కలిపి మొత్తం సుమారు 1,500 మంది పోలీస్ బలగాన్ని నియమించి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హెలిప్యాడ్ నుంచి కాన్వాయ్ ద్వారా పబ్లిక్ మీటింగ్ వేదికకు చేరుకునే వరకు భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తూ రోడ్ ఓపెనింగ్ పార్టీలు, రూఫ్ టాప్ సెంట్రీలు, పెట్రోలింగ్ టీములు, పికెటింగ్, ట్రాఫిక్ డైవర్షన్, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, క్విక్ రెస్పాన్స్ టీములు, పార్కింగ్ బందోబస్తు వంటి ఏర్పాట్లు చేపట్టి, మొత్తం ప్రాంతాన్ని సెక్టార్లుగా విభజించి ఆయా సెక్టార్లకు డీఎస్పీలను ఇన్‌చార్జీలుగా నియమించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.పబ్లిక్ మీటింగ్‌కు హాజరయ్యే ప్రజలకు, వీఐపీలకు ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలను కేటాయించి, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రవేశ మార్గాలు, నిష్క్రమణ మార్గాలను సక్రమంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ట్రాఫిక్ డైవర్షన్ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర సూచనలు చేస్తూ, ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన ప్రదేశాల్లో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని, సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పార్కింగ్ మరియు ట్రాఫిక్ డైవర్షన్ విధుల్లో ఉన్న సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా చూడాలని, సభ పూర్తయ్యే వరకు నిరంతరంగా పటిష్ట భద్రత కల్పించాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు.



# సీఎం పర్యటన ఏర్పాట్లు ఎలాంటి లోటుపాట్లు ఉండొద్దు - కలెక్టర్ చంద్రశేఖర్





ప్రారంభోత్సవాల శిలాఫలకాల స్థలం, బహిరంగ సభకు హాజరయ్యే ప్రజల కోసం చేసిన ఏర్పాట్లు, తాగునీరు,బ్యారికేడింగ్, తదితర అన్ని ఏర్పాట్లను పరిశీలించారు.ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి రాక సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.ఈకార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డి ఎస్ పి రాజశేఖర్ రాజు,జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, ఇతర అధికారులు ఉన్నారు.

## జిల్లా ఎస్పీతో కలిసి ఏర్పాట్ల పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

సభాస్థలి ఏర్పాట్లనుపరిశీలించారు. హెలిప్యాడ్, ప్రధానవేదిక, ముఖ్యమంత్రి చేతులమీదుగా చేసే శంకుస్థాపనలు,

# పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ

**అన్ని పోలింగ్ స్టేషన్లకు అవసరమైన పోలింగ్ సిబ్బంది**


**మొత్తం 1713 మంది పోలింగ్ సిబ్బంది**

**రాండమైజేషన్ విధానం అత్యంత కీలకం**

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్**

**నల్గొండ జనవరి 3 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సిబ్బంది కేటాయింపులో భాగంగా రెండవ రాండమైజేషన్ ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపల్ జిల్లా ఎన్నికల పరిశీలకులు జి. రమేష్ సమక్షంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ,నందికొండ, చండూర్, చిట్యాల, దేవరకొండ, హాలియా, మిర్యాలగూడ మున్సిపాలిటీల పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లకు



అవసరమైన పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని మున్సిపాలిటీ లలో మొత్తం 162 వార్డులు, 475 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 20 శాతం రిజర్వుతో కలిపి ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక పి ఓ, ఒక ఏ పి ఓ,ఇతర పి ఓ ల చొప్పున మొత్తం 1713 మంది పోలింగ్ సిబ్బందిని రెండవ రాండమైజేషన్ ద్వారా కేటాయించినట్లు తెలిపారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాండమైజేషన్ విధానం అత్యంత కీలకమని అన్నారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి,తదితరులు హాజరయ్యారు.

# నల్లగొండ కు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

**నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**

**నల్లగొండ నగరంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు మంచి అవకాశం ఉంది**

**శాసనమండలి సభ్యులు మంకెన కోటి రెడ్డి**

**నల్లగొండ నగర పాలక సంస్థ కార్పోరేటర్**

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు బీఫాంలు అందజేత

నల్లగొండ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి )

నల్లగొండ లోని కేబిఆర్ క్యాంపు కార్యాలయంలో నల్లగొండ నగర పాలక సంస్థ కార్పోరేటర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు. శాసనమండలి సభ్యులు మంకెన కోటి రెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి లు బీఫాంలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొత్తం 48 డివిజన్లకు గాను ఒక డివిజన్ సిపిఎం పార్టీకి ఫోను మిగతా 47 డివిజన్ లలో యువకులకు కొత్తవారికి పార్టీ పట్ల నిబద్ధతతో ఉన్నవారికి అధిక ప్రాధాన్యమివ్వడం జరిగిందని ఈ అవకాశాన్ని వినియోగించుకొని అభ్యర్థులందరూ ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచారం నిర్వహించాలని కోరారు. నల్లగొండ నగరంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు మంచి అవకాశం ఉందని, నల్లగొండకు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఇంటింటి కి తిరిగి ఓటు అభ్యర్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చకిలం అనిల్ కుమార్, నల్లగొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, మాజీ ఆర్ వో మాలే శరణ్య రెడ్డి, అభిమన్యు శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, సింగం రామ్మోహన్,లతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పరీక్ష సామాగ్రి అందజేత



ఆలేరు ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూరు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు కొనిన్య కళ్యాణ వేదిక వ్యవస్థాపకులు ఇల్లెందుల నరేందర్ మంగళవారం స్టడీ మెటీరియల్స్ పరీక్ష సామాగ్రి అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పరీక్ష సామాగ్రి అందించడానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని అలాగే విద్యార్థులు మంచిగా చదివి ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

## మాజీ సింగిల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి



ఆలేరు ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని పదవ వార్డులో ఇటీవల కాంగ్రెస్ పార్టీ 60 మంది నాయకులను మభ్యపెట్టి బిఆర్ఎస్ పార్టీలోకి తీసుకెళ్తే మంగళవారం మా పార్టీ మాకే కావాలని వెళ్లిన 60 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కట్ట గుమ్ముల సాగర్ రెడ్డి వారికి కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు చిట్టిమల్ల నరసయ్య, బిళ్ళ రాములు, బండారి వెంకయ్య, బిల్లా శ్రీనివాస్, పరగండ్ల చలపతిరావు, గరికపాటి మంగయ్య, తోట వెంకటరావు, భాస్కర్ బండారి బుచ్చయ్య ల తో పాటు 60 మంది చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లెల శ్రీకాంత్, కొన్ని మల్లేష్, వెంకటేష్ ,నవీన్ ,వాసు ,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా



ఆలేరు ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)

చేతి గుర్తుపై ఓటు వేసి ఒకసారి ఆశీర్వదిస్తే వార్డు అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ ఒకటో వార్డు చింతలపాని సునీత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో ఒకటో వార్డులో ఇంటింటికి ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డులో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందినాయన్నారు. ఇంకా అభివృద్ధి జరగాలంటే చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, శ్రీలత, దానకొండ కృష్ణ, వెలగల నరేందర్ నిర్మల, బాబా, వసుంధర, శంకర్ ,రాకేష్ ,మధు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రజల ఆశీర్వాదంతో గెలుస్తారు

## ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు ఫిబ్రవరి 3( ప్రజాజ్యోతి)

ఆలేరు మున్సిపాలిటీలో 12 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రజల ఆశీర్వాదంతో తప్పనిసరిగా గెలుపొందుతారని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దిమా వ్యక్తం చేశారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో 12 మందికి బి ఫారం లు అందజేసి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధి




చెందాలంటే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బండ్రు శోభారాణి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి,జిల్లా మహిళా అధ్యక్షురాలు నీల పద్మా వెంకటస్వామి, పట్టణ అధ్యక్షుడు ఎజాస్, 12 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్ పాలనతోనే సంక్షేమం.. 28వ వార్డులో గులాబీ ప్రచారం ముమ్మరం

కెసిఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష

28వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి పిడతల శారద శ్రీను

కోదాడ టౌన్, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):

పట్టణంలోని 28వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి పిడతల శారద శ్రీను ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. మంగళవారం గులాబీ శ్రేణులతో కలిసి వార్డులోని గల్లీ గల్లీని



చుట్టేస్తూ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంక్షేమ రథసారధి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఇంటికి చేరాయని, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ బిఆర్ఎస్ గెలవాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో మహిళలు హారతులు పట్టి శారదకు ఘనస్వాగతం పలికారు. ప్రజల మద్దతు చూస్తుంటే 28వ వార్డులో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ అభ్యర్థులకు బీఫామ్ ల అందజేత

## - 8వ వార్డు పిల్లి చంద్ర కళ ఏకగ్రీవం

హాలియా,ఫిబ్రవరి3(ప్రజా జ్యోతి)




మున్సిపాలిటీ ఎన్నికలలో నల్లగొండ జిల్లా హాలియా మున్సిపాలిటీలోని 12 వార్డుల్లో సంబంధించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు



మంగళవారం హాలియా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి బీఫామ్ లు అందజేసి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. 1వ వార్డు గౌని రాజా రమేష్ యాదవ్- బీసీ జనరల్ 2వ వార్డు నకిరేకంటి అన్నపూర్ణ- జనరల్ మహిళ 3వ వార్డు కుందూరు వెంకట్ రెడ్డి- జనరల్ 4వ వార్డు మందా విజయలక్ష్మి- జనరల్ మహిళ 5వ వార్డు చిట్టిప్రోలు శ్రీదేవి -జనరల్ మహిళ 6వ వార్డు బొంగరాల యేసు రాజు-ఎస్సీ జనరల్ 7వ వార్డు చింతల చంద్రారెడ్డి-జనరల్ 8వ వార్డు గౌహర్ జబీన్ మజహర్-జనరల్ మహిళ 9వ వార్డు చేరుపల్లి ముత్యాలు-బీసీ జనరల్ 10 వ వార్డు పిల్లి చంద్ర కళ -బీసి మహిళ ఏక గ్రీవం 11వ వార్డు దేపావత్ ప్రసాద్ నాయక్ -ఎస్ టి జనరల్ 12వ వార్డు ఎడవల్లి మేరీ-ఎస్సీ మహిళ

# పోచంపల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగురవేయాలి

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి)

భువనగిరి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి సూచన మేరకు పోచంపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు బీ--ఫారాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరగగా, మున్సిపల్ ఎన్నికల కో--ఆర్డినేటర్ నంద్యాల దయాకర్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు డా. తుంగ బాలు, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డితో కలిసి అభ్యర్థులకు బీ--ఫారాలను అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పోచంపల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా ఐక్యంగా, అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు సీత వెంకటేశ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ అభ్యర్థులకు బీఫామ్ ల అందజేత

**హాలియా,ఫిబ్రవరి3(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపాలిటీలోని 11 వార్డులకు గాను బీఆర్ఎస్ పార్టీ హాలియా మున్సిపల్ ఎన్నికల సమన్వయకర్త తిప్పన విజయసింహారెడ్డి మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవల్లి విజయేందర్ రెడ్డి పాదం సంపత్ కుమార్ లు స్థానిక పార్టీ నాయకులతో కలిసి అభ్యర్థులకు బిఫామ్ లు అందజేశారు.1వ వార్డు మేలోజు శ్రీనివాసచారి 2వ వార్డు కారంపూడి కవిత 3వ వార్డు వర్ర వెంకట్ రెడ్డి 4వ వార్డు కడమంచి ప్రమీల 5వ వార్డు కామిరెడ్డి జయమ్మ 6వ వార్డు అన్నే పాక శ్రీనివాస్ 7వ వార్డు చిట్టిప్రోలు శ్రీనివాస్ 8వ వార్డు పిల్లి గోవిందమ్మ 9వ వార్డు నల్లగొండ సుధాకర్ 11 వ వార్డు దెపావత్ కృష్ణా నాయక్ 12వ వార్డు పెరుమాళ్ళ పెద్దమ్మ



# ఆధ్యాత్మిక వైభవంగా మహమ్మాయి దేవి పరమేశ్వరుల రథోత్సవం



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి):**

పట్టణ కేంద్రంలోని శ్రీ మహమ్మాయి దేవి పరమేశ్వరుల దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రథోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శాస్త్రోక్త పూజల అనంతరం స్వామివారి రథయాత్రను భజనలు, మంగళవాయిద్యాల నడుమ పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ చేపూరు రామ్మోహన చారి, కోశాధికారి నందిగామ కిష్టయ్య చారి, ఉత్సవ కమిటీ సభ్యులు నందిగామ కృష్ణమాచారి, నందిగామ రాఘవేంద్ర చారి, కిష్టోజు ప్రభాకర్ చారి, దేవరకొండ ఆనంద్ చారి, ఎర్రోజు స్వామి చారి, నందిగామ రామకృష్ణ చారి, నందిగామ రవి చారి, ఎర్రోజు మహేష్ చారి, నందిగామ శ్రీశైలం చారి, ఎర్రోజు బాల చారి, ఎర్రోజు హరిబాబు చారి తదితరులు పాల్గొన్నారు.

# 8వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి తాహెరా షేక్ మజర్ పాషా,రోటి మేకర్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించండి



**భువనగిరి,జనవరి 3(ప్రజాజ్యోతి)**

భువనగిరి,పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో 8వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి గా తాహెరా,షేక్ మజర్ పాషా (బబ్లు) రోటి మేకర్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్బంగా ఇండిపెండెంట్ అభ్యర్థి తాహేరశేక్ మాట్లాడుతు,వార్డు పెద్దలు,ఓటర్లు యువత ప్రజలందరి,సహకారంతో ఎన్నికల్లో,నిలబడ్డానని,టీడీపీ పార్టీ,నుండి రాజకీయాలు మొదలు పెట్టి అందరి కష్ట సుఖాలలో పాలు పంచుకుని,ఎవరికి ఏ ఆపద వచ్చిన ముందుండి పనిచేసి వ్యక్తిని,అని అన్నారు.8వ వార్డు,ప్రజలు అందరూ సహకరించి,ఒక్కసారి అవకాశం ఇచ్చి రోటీ మేకర్ సీరియల్ నెంబర్ 4పై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని 8వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతానని అన్నారు.

## రూ . పదిహేను లక్షల చెక్కును అందచేసిన పోస్టల్ డివిజన్ ఎస్పీ సంతోష్

**వేములపల్లి ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి) :-**

ఈరోజు మండల కేంద్రంలోని శెట్టిపాలెం పోస్టాఫీసు లో వేములపల్లి మండలం నివ బుపా ఆక్సిడెటటల్ ఇన్సూరెన్స్ పాలసీ నామిని అయిన షేక్ జులేక బి పదిహేను లక్షల చెక్ అందజేసిన సూర్యాపేట పోస్టల్ డివిజన్ ఎస్పీ సంతోష్ సార్ అందజేయడం జరిగింది ..ఈ కార్యక్రమంలో నివా బుపా రీజినల్ మేనేజర్ అర్జున్ ఐపిబిబి మేనేజర్ రాజేష్ వేములపల్లి సర్పంచ పుట్టల సందీప్ శెట్టిపాలెం సర్పంచ్ పెదపంగా సైదులుఉప సర్పంచ్ .. కంచర్ల సురేందర్ రెడ్డివేములపల్లి సబ్ పోస్ట్ మాస్టర్ షకీల్ ఎంఓ ఉపేందర్ రెడ్డి.. ఎంఎ మతీన్ బి పి ఎమ్మేస్ : పుట్టల రవి, వరుణ్ , రేవంత్ కుమార్. పెద్దపంగ ప్రసన్న కుమార్ ,సురేష్. ఖాజా పాల్గొన్నారు




# వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా: కన్నయ్య నాగేంద్రమ్మ



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 03 ( ప్రజా జ్యోతి):**

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని తుమ్మల కన్నయ్య నాగేంద్రమ్మ మంగళవారం వార్డులో విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని, ఓటు వేసి ఆశీర్వదిస్తే వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలోనే పట్టణ అభివృద్ధి సాధ్యమైందని, ప్రజలు ఈసారి తనకు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు చిత్తలూరి శివయ్య, వెంకటేశ్వర్లు, వనపర్తి రామయ్య, తుమ్మల గోపయ్య, మల్లు వెంకట్ రెడ్డి అవార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కోదాడ 11వ వార్డు ఏకగ్రీవం

## కౌన్సిలర్‌గా దేవరపల్లి మల్లేశ్వరి

**కోదాడ టౌన్,ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):**

కోదాడ: మున్సిపల్ ఎన్నికల బరిలో కోదాడ పురపాలక సంఘంలోని 11వ వార్డు ఏకగ్రీవమైంది. ఈ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన దేవరపల్లి మల్లేశ్వరి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు అధికారికంగా ప్రకటించారు. వార్డులో నామినేషన్లు దాఖలు చేసిన ఇతర అభ్యర్థులందరూ తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో మల్లేశ్వరి ఎన్నిక సుగమమైంది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆమె నివాసానికి చేరుకుని ఘనంగా సన్మానించారు. వార్డు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, అభివృద్ధి పనుల్లో అగ్రభాగాన నిలుస్తానని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.





# వేసవికాలం నీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు. .. :సర్పంచ్ బల్లూరి స్నేహ దుర్గయ్య





**కోదాడ రూరల్,ఫిబ్రవరి 03( ప్రజాజ్యోతి)**

మండల పరిధిలోని గణపవరం గ్రామంలో గ్రామ సర్పంచ్ బలుగూరి స్నేహ దుర్గయ్య ఆధ్వర్యంలో వేసవికాలం నీటి ఇబ్బందులు రాకుండా ముందు చర్యలలో భాగంగా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రవి ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బల్లూరి స్నేహ దుర్గయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఊర్లో తాగునీటి స్థితిని ఒ మిషన్ భగీరథ నీటి సరఫరా వాటర్ ట్యాంక్ ని ఒ బిసి కాలనీలో 120000 లీటర్ల వాటర్ ట్యాంక్లు పరిశీలించిన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రవి అధికారి కి వివరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఎస్ జీవిత, ఉపసర్పంచ్ శంకరశెట్టి కోటేశ్వరరావు, వార్డు మెంబర్లు బండి చినకోటయ్య, మాడూరి కృష్ణారావు, కుర్రి వెంకన్న, ఇర్ల శ్రీనివాసరెడ్డి, బోర్ర దుర్గారావు, గాయం కరుణాకర్ రెడ్డి, శ్యామకూరి గురవయ్య, కొండ ధనమూర్తి, విప్పాల హనుమంతు, సత్యం, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కోదాడ 31 వ వార్డులో అంబరాన్ని అంటుతున్న సంబరాలు

**కౌన్సిలర్ అభ్యర్థిగా కుసుమా బాబు ఏకగ్రీవ ఎన్నిక**

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 03 ( ప్రజా జ్యోతి):**

కోదాడ,పట్టణ పరిధిలోని 31 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వార్డులో అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహిస్తున్నారు. కుసుమ బాబు నివాసానికి వెళ్లి పుష్పగుచ్చాలు అందజేసే మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా



కుసుమా బాబు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి ల ఆశీస్సులు, స్థానిక నాయకుల సహకారం తో ఏక గ్రీవంగా ఎన్నికయ్యనని తెలిపారు.

# దశదినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్



నార్కట్ పల్లి, ఫిబ్రవరి 3 ( ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని నెమ్మని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కర్నాటి వెంకన్న గౌడ్ తండ్రి అంజయ్య గౌడ్ దశదినకర్మ లో తెలంగాణ వార్త కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అమ్మన బోలు సర్పంచ్ కొంపెల్లి సైదులు, బ్రాహ్మణ వెల్లంల సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, అవురా వాణి సర్పంచ్ జక్కల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**హాస్టళ్లను పరిశీలించిన సర్పంచ్ మల్లికార్జున్**



**నూతనకల్.ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్టళ్లను పరిశీలించి మాట్లాడుతూ హాస్టల్లో విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత పై ఆరా తీశారు విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన భోజనం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు హాస్టల్ వార్డెన్లు అందుబాటులో ఉండాలని తెలిపారు హాస్టల్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించ రాదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ లూజ్ లైన్ల సమస్యను వెంటనే పరిష్కరించాలి



**వేములపల్లి ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి):-**

గ్రామాలలో ఉన్న విద్యుత్ లూజ్ లైన్ ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏ డి ఈ రవీందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ముల్కపట్నం గ్రామంలో లూజ్ లైన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి గ్రామంలో విద్యుత్ సమస్య లేకుండా పరిష్కరించాలని సూచించారు. అదనపు స్తంభాలను ఏర్పాటు చేయడంతో పాటు అవసరాన్ని బట్టి విద్యుత్ తీగలను బిగించాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలోని ట్రాన్స్ఫార్మర్ల పనితీరును పరిశీలించారు. ఆయన వెంట ఏ ఈ నాగరాజు, సర్పంచి జెర్రీ పోతుల మౌనిక సురేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ పాండు, రాచూరి వెంకన్న, సోమనబోయిన సైదులు, లైన్మెన్ సతీష్ తదితరులున్నారు.

# గ్రామాభివృద్ధితో పాటు ఆరోగ్య సేవలు

**-- సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్**

**మునగాల, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):**

గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా నిరంతరం సేవలు అందిస్తున్న మునగాల సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ సహకారంతో, ఆర్వి ఆర్థో ఒ పెయిన్ సెంటర్ ఆధ్వర్యంలో మునగాల మండల కేంద్రంలోని వాసవి భవనంలో దీర్ఘకాలిక కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బాధితులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ ప్రారంభించి, గ్రామ అభివృద్ధి కోసం ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామంలో పరిశుభ్రత, వీధి దీపాల సదుపాయం వంటి మౌలిక సమస్యలు లేకుండా చేయడమే తమ ముఖ్య లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. మునగాల గ్రామంలో శిబిరం ఏర్పాటు చేసినందుకు ఆర్వి హాస్పిటల్ వారికి సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో కంటి పరీక్ష శిబిరాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, గుండె సంబంధిత సమస్యలు, సంతానం మరియు గర్భిణీలకు సంబంధించిన సమస్యల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను కూడా త్వరలో నిర్వహిస్తామని వెల్లడించారు. ఆర్వి హాస్పిటల్ మేనేజ్మెంట్ బెల్లంకొండ రామమూర్తి, డాక్టర్ భరత్ మాట్లాడుతూ, మునగాల గ్రామం నుండి హాస్పిటల్కు వైద్య సేవల కోసం వచ్చే వారికి ఫీజు మరియు మందులపై రాయితీలు కల్పిస్తామని తెలిపారు. అలాగే, సర్పంచ్ అభ్యర్థన మేరకు రాబోయే రోజుల్లో మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శిబిరానికి వచ్చిన రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసర్ల వెంకట్, వార్డు మెంబర్లు యాతాకుల సుధీర్ గండు కోకిల అంజయ్య, వల్లోజు వసంత కుమార్, దేవరం శ్రీనివాసరెడ్డి , ఆర్వి హాస్పిటల్ మేనేజ్మెంట్ బెల్లంకొండ రామమూర్తి, డాక్టర్ భరత్, వాసవి క్లబ్ గవర్నర్ వంగవీటి గురుమూర్తి, మునగాల వాసవి క్లబ్ అధ్యక్షుడు అర్వపల్లి ప్రవీణ్, శెట్టి గిరి, ఆర్ఎంపీ వైద్యులు లేళ్ల లింగయ్య, గండు అంజయ్య, చెక్క కిషోర్, కందిబండ సంతోష్, అఖిల్, అక్కినపల్లి రవి, కుందురు వీరభద్రం, అమరగాని సుమన్, కార్తీక్ తదితరులు



# పోచంపల్లి 13 వార్డుల్లో కాంగ్రెస్ విజయం తథ్యం

-- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):

మున్సిపాలిటీలోని 13 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేయ స్వామి దేవస్థానంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి తడక వేంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు ఎమ్మెల్యే బీ--ఫారమ్‌లను అందజేశారు. వార్డుల వారీగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులుగా 1వ వార్డు గుండ్ల నవనిత వేణు గౌడ్, 2వ వార్డు కొండమడుగు ఎల్లస్వామి, 3వ వార్డు రావుల జంగయ్య, 4వ వార్డు నల్ల నాగేశ్వర్, 5వ వార్డు బత్క శంకర్, 6వ వార్డు గంజి జయమ్మ గణేష్, 7వ వార్డు మంగళపల్లి లావణ్య రమేష్, 8వ వార్డు దేవరాయ కుమార్, 9వ వార్డు భోగభానుమతి విష్ణు, 10వ వార్డు కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్, 11వ వార్డు కుడికాల రాంనర్సింహ, 12వ వార్డు తడక వేంకటేశ్వర్లు, 13వ వార్డు సురపల్లి రాధిక రమేష్‌లను పార్టీ ప్రకటించింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల మంజూరు, సన్నబియ్యం పంపిణీ, రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాలకు మేలు జరుగుతోందని పేర్కొన్నారు. ముఖ్యంగా పేదలు, రైతులు, మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాలతో ఎక్కువగా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. భూదాన్ పోచంపల్లి పట్టణ అభివృద్ధికి ఇప్పటికే రూ.49 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను






ప్రారంభించామని ఎమ్మెల్యే వెల్లడించారు. రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల అభివృద్ధితో పట్టణాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామని అన్నారు. ఇదే అభివృద్ధి, సంక్షేమ పాలనకు ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో పోచంపల్లి 13 వార్డుల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులు సమిష్టిగా పని చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్రం మొండి వైఖరి పై పోరుబాట

ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెకు కార్మిక సంఘాల పిలుపు.

సిఐటియు మండల నాయకులు బచ్చలకూర స్వరాజ్యం



మునగాల ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):-

మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కార్మిక సంఘాల ముఖ్య నాయకులు మునగాల మండల సిఐటియు అధ్యక్షులు బచ్చలకూర స్వరాజ్యం, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి సోమపంగు జానయ్య కలిసి డాక్టర్ వినయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న చేపట్టబోయే సార్వత్రిక సమ్మెను చారిత్రాత్మక విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పరిశ్రమల సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులందరూ స్వచ్ఛందంగా తరలివచ్చి తమ నిరసనను గళం వినిపించాలని నాయకులు కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వ ధోరణిపై తీవ్రంగా మండిపడ్డారు. కార్మికులు దశాబ్దాల కాలంగా పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసే విధంగా కేంద్రం వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు. పాత కార్మిక చట్టాలను రద్దు చేసి, యజమానులకు కొమ్ముకాసే విధంగా కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇంటింటికీ వెళ్లి సమ్మె ఆవశ్యకతను వివరిస్తామని, ప్రతి కార్మిక కుటుంబం ఈ పోరాటంలో భాగస్వామ్యం కావాలని కోరారు. సమ్మెను విజయవంతం చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక పంపాలని, అప్పుడే కార్మికుల ఆకాంక్షలు నెరవేరుతాయని వారు ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# కంటైనర్ ఢీకొని పోలీసులకు తీవ్ర గాయాలు

ఒకరి పరిస్థితి విషమం

సీఎం బందోబస్తు ఏర్పాట్లు చేస్తుండగా ఘటన

మిర్యాలగూడ,ఫిబ్రవరి 03,(ప్రజాజ్యోతి): మిర్యాలగూడ శివారులోని ఆర్ టి ఓ కార్యాలయం సమీపంలో అద్దంకి నార్కట్పల్లి రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కంటైనర్ వాహనం ఢీకొని ఇరువురు పోలీస్ కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడిన సంఘటన జరిగింది.బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం కోసం



బందోబస్తు ఏర్పాట్లు చూస్తున్న మిర్యాలగూడ ట్రాఫిక్ స్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుళ్లు ఎండి మజారుద్దీన్, సురేష్ లు సీఎం బందోబస్తు కోసం బారికేడ్లు ఏర్పాటు చేసే పనిలో నిమగ్నమై బైక్ పై సభాస్థలి ప్రాంతానికి వెళుతుండగా హైదరాబాదు నుండి గుంటూరు వైపుకు వెళుతున్న ఓ భారీ కంటైనర్ అతివేగంతో బైకు ను వెనక



నుండి ఢీకొట్టడంతో కానిస్టేబుల్స్ ఇద్దరు కిందపడడం తో తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు పోలీసులు చికిత్స కోసం వారిని ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు. కాగా వీరిలో కానిస్టేబుల్ మజార్ పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం మొదట నల్లగొండ అక్కడి నుండీ హైదరాబాద్ తరలించారు. మద్యం మత్తులో కంటైనర్ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి బైక్ను ఢీ కొట్టినట్లు స్థానికులు తెలిపారు. ఈ మేరకు ప్రమాదానికి కారణమైన కంటైనర్ ను, డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లుగా పోలీసులు తెలిపారు.



## ఆశీర్వదించండి... అభివృద్ధి చేసి చూపిస్తా

- నాల్గవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కడమంచి ప్రమీల శ్రీను

హాలియా,ఫిబ్రవరి3(ప్రజా జ్యోతి)

కారు గుర్తుపై ఓటు వేసి ఒకసారి ఆశీర్వదిస్తే నాలుగవ వార్డు అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడమంచి ప్రమీల శ్రీను అన్నారు. మంగళవారం నాలుగవ వార్డులో ప్రచారం నిర్వహించి ఈ విధంగా మాట్లాడుతూ వార్డులో ప్రతి సమస్యను తన సమస్యగా భావించి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.గత పది ఏళ్లలో కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. వార్డు అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.



# సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**బాపన్ బావి తండా సర్పంచ్ బికోజీ**



**తుంగతుర్తి, ఫిబ్రవరి 3,(ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పేద ప్రజల సద్వినియోగం చేసుకొని అభివృద్ధి లోకి రావాలని బాపన్ బావి తండా సర్పంచ్ గుగులోతు బికోజీ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బాపన్ బావి తండా గ్రామంలో గిరిజన మహిళకు సుమారు 100 ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో కోళ్ళు, బర్రెలకు ఉచిత ప్రభుత్వ టీకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొని అభివృద్ధి లోకి రావాలని కోరారు. గ్రామ అభివృద్ధిలో అధికారులు ప్రజా ప్రతినిధులు అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొట్టిపర్తి సర్పంచ్ చిలుకల మంజుల వెంకన్న, ఉప సర్పంచ్ సాయిరాం, వి ఏ వోలు ఉమా, రజిత, వెలుగ్పల్లి డాక్టర్ రవి ప్రసాద్, నరేష్, రాము, గ్రామ గిరిజన మహిళలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నందికొండ బరిలో 37 మంది అభ్యర్థులు

**42 మంది అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ**

**మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి వెల్లడి**

**12 వార్డుల్లో ప్రధాన పార్టీల మధ్య హోరాహోరీ**

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి**

నందికొండ మున్సిపాలిటీ లో ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో బరిలో నిలిచే అభ్యర్థుల వివరాలను మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి మంగళవారం అధికారికంగా ప్రకటించారు,మున్సిపాలిటీలోని 12 వార్డులకు గాను 37 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు,ఈ సందర్భంగా కమిషన్ తెలిపిన వివరాల ప్రకారం 12 వార్డులకు గాను తొలుత 95 మంది అభ్యర్థులు ఆసక్తి చూపగా,వివిధ కారణాలతో కొందరు,79 కి చేరింది,ఉపసంహరణలతో 42 మరికొందరు తప్పుకోవడంతో బరిలో ఉండేవారి సంఖ్య తగ్గింది,ఈ నేపథ్యంలో 37 మంది అభ్యర్థులు ఎన్నికల పోటీలో నిలిచారు కమిషనర్ వెల్లడించిన జాబితా ప్రకారం,వివిధ రాజకీయ పార్టీల నుండి పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి, కాంగ్రెస్ పార్టీ నుంచి 12 అభ్యర్థులు,బి.ఆర్.ఎస్ పార్టీ నుంచి 12 అభ్యర్థులు భారతీయ జనతా పార్టీ 09 అభ్యర్థులు,స్వతంత్ర అభ్యర్థులు 03,ఆమ్ ఆద్మీ పార్టీ 01 ఎన్నికల బరిలో ఉన్నట్లు వెల్లడించారు,అభ్యర్థుల ఖరారు అనంతరం కమిషనర్ మాట్లాడుతూ,ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున అభ్యర్థులందరూ నిబంధనలకు లోబడి ప్రచారం నిర్వహించుకోవాలని సూచించారు, ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామని,ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



# నందిని అవార్డ్స్ పద్య, సాంఘిక నాటికల తుది ఎంపిక జాబితా విడుదల



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 03,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడసాంస్కృతిక కళాకేంద్రం ద్వారా నిర్వహించేటటువంటి 2025-26 నందిని అవార్డ్స్ పద్య,సాంఘిక నాటిక పోటీలకు ఎంపిక కాబడిన జాబితాను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ దరఖాస్తు చేసుకోబడిన పద్య సాంఘిక నాటికల ఎంపికై న్యాయ నిర్నేతలుగా పులి కృష్ణమూర్తి శర్మ, పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ జనవరి 3 నుండి ఫిబ్రవరి 1వరకు జాతీయ స్థాయిలో ప్రాథమిక పరిశీలన చేయడం జరిగిందన్నారు.కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తుది పోటీలకు ఎంపిక కాబడినవాటిలో 8పద్య నాటకాలు,12సాంఘిక నాటికలు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈ పోటీలను మార్చి 7 నుండి 15 వరకు మిర్యాలగూడకళాభారతి ఆడిటోరియంలో నిర్వహించ డంజరుగుతుందన్నారు.ఈ పోటీలు జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్నం దున ప్రేక్షకమహాశయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంచేయాల్సిందిగా అధ్యక్షకార్యదర్శులు కోరారు. మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం అధ్యక్షులుపరిమిరా మావతారం తుది పోటీల జాబితాను న్యాయ నిర్ణేతలకుఅందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పరిమి రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, కోశాధికారి పుల్లభట్ల లక్ష్మీనారాయణ శర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పయ్యావులశ్రీనివాసరావు పాల్గొన్నారు.

# 11 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి దండంపల్లి సుజాత సత్తయ్యను గెలిపించండి

**సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య**

**నల్లగొండ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి)**





11 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి దండంపల్లి సుజాత సత్తయ్య కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. మంగళవారం 11 వ డివిజన్ అర్బన్ కాలనీ లో సుజాత -సత్తయ్య లకు మద్దతుగా భారీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. నల్గొండ పట్టణ అభివృద్ధికి ఆటంకంగా 565 జాతీయ రహదారి బైపాస్ రోడ్డు నిర్మాణం పట్టణ నడిమధ్య నుండి రావడం మధ్యతరగతి ప్రజలు తమ పిల్లల కోసం కొనుగోలు చేసుకున్న ప్లాట్లు పోవడం ద్వారా చాలా ఇబ్బందులకు గురి అయ్యారని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కాంగ్రెస్ అధికారులకు వచ్చి రెండు సంవత్సరాలు దాటిన పంపిణీ చేయకుండా లబ్దిదారులను మానసికవేదనకు గురి చేశారని ఆరోపించారు. మాజీ కౌన్సిలర్ గా డివిజన్ పై అవగాహన కలిగిన సుజాత సత్తయ్య కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నికల నేపథ్యంలో శ్రీమతి దండంపల్లి సుజాత సత్తయ్య కారు గుర్తుకు మద్దతుగా ప్రచారం ఊపందుకుంది. సమయం, సేవాభావంతో ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆమెకు స్థానికులు విశేషంగా మద్దతు తెలుపుతున్నారు. డివిజన్ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల ఆశీర్వాదాలతో ముందుకు సాగుతున్నామని అభ్యర్థి దండంపల్లి సుజాత సత్తయ్య పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు దండెంపల్లి సరోజ ,శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య, పల్లె నగేష్ పగిళ్ల వెంకన్న పజారి పరమేష్ ఇంద్రయ్య జగన్ దండంపల్లి మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ రాజకీయాల్లో కొత్త శక్తి: కాంగ్రెస్ తరపున 24వ వార్డులో చలపాటి శివకృష్ణ

వ్యాపారం నుంచి రాజకీయాల కు

కాంగ్రెస్ గూటికి చేరిన యువ నాయకుడు చలపాటి శివకృష్ణ

కోదాడ టౌన్, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణంలో వ్యాపార రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న యువ నాయకుడు చలపాటి శివకృష్ణ రాజకీయ రంగంలోకి అడుగుపెట్టారు. ప్రజాసేవే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 24వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేయనున్నారు. వ్యాపార రంగంలో నైతిక విలువలు, పారదర్శకతతో ముందుకెళ్లిన చలపాటి శివకృష్ణ... అదే స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి రాజకీయ వేదికను ఎంచుకున్నట్లు తెలిపారు. కోదాడ పట్టణ అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల మెరుగుదలే తన ప్రధాన అజెండా అని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజల పక్షాన నిలిచే విధానాలు తనను ఆకర్షించాయని పేర్కొన్న శివకృష్ణ... సామాన్య ప్రజల స్వరంగా నిలబడాలనే సంకల్పంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, 24వ వార్డులో ప్రతి ఇంటికీ చేరువై ప్రజల సమస్యలను మున్సిపల్ కౌన్సిల్ దాకా తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతూ... యువత రాజకీయాల్లోకి రావడం శుభపరిణామమని, చలపాటి శివకృష్ణ లాంటి నిబద్ధత గల నాయకులతో పార్టీ మరింత బలపడుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో 24వ వార్డులో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ప్రజల మధ్య మంచి పేరు, సేవాభావంతో ముందుకు సాగుతున్న చలపాటి శివకృష్ణ రాజకీయ ప్రవేశం... కోదాడ రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని స్థానికులుఅభిప్రాయపడుతున్నారు.



# ఫలించిన వ్యూహం.. ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల ఉపసంహారణ..!

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 03,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ లో వైరి వర్గాలకు, ప్రత్యర్థుల ఎత్తులకు చెక్ పెట్టే వ్యూహం లో భాగంగా తన కుటుంబ సభ్యులతో నామినేషన్లు దాఖలు చేయించిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) వ్యూహం ఫలించడం తో ఉపసంహరణ చివరి రోజున ఎమ్మెల్యే బిఎల్ఆర్ సతీమణి మాధవి, కుమారులు సాయి ప్రసన్నకుమార్ రెడ్డి, ఈశ్వర గణేష్ కుమార్ రెడ్డి లు ఉపసంహరించుకున్నారు. పార్టీని నమ్ముకున కార్యకర్తలకు న్యాయం జరిగేలా పలు వార్డుల్లో అభ్యర్థులను నిలపగా, రెబెల్స్ అదే వార్డుల్లో నామినేషన్లు వేయడం తో వారికి చెక్ పెట్టేందుకు ఎమ్మెల్యే తన సతీమణి మాధవి తో 49 వ వార్డులో, పెద్దకుమారుడు సాయి ప్రసన్నతో 40 వార్డులో, చిన్నకుమారుడు ఈశ్వర్ గణేష్ తో 28 వ వార్డులో నామినేషన్లు వేయించారు కాగా రెబెల్స్ దారిలోకి రావడం తో మంగళవారం ఉపసంహరణ గడువు మధ్యాహ్నం మూడు గంటలకు వరకు ఉండగా, చివరి వరకు నామినేషన్ల కేంద్రం వద్ద పెద్ద ఎత్తున వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు చివరి వరకు ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల నామినేషన్ల ఉపసంహరణపై ఉత్కంఠతతో ఎదురు చూశారు.కాగా చివరి పావు గంట వ్యవధి లో కారులో నామినేషన్ల కేంద్రాల వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే సతీమణి కుమారులు నామినేషన్లు ఉపసంహరణ చేసుకున్నారు.



## ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతికి కారణమైన గంజాయి స్మగ్లర్లను కఠినంగా శిక్షించాలి

**డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్**

**నల్లగొండ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి )**

గంజాయి స్మగ్లర్ల దాస్టికానికి అసువులు బాసిన నిజామాబాద్ ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతికి కారణమైన గంజాయి స్మగ్లర్లను కఠినంగా శిక్షించాలని, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్లకార్డులతో సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ.. జనవరి 23 న గంజాయి సరఫరా చేస్తున్నారన్న సమాచారం మేరకు నిజామాబాద్ శివారులోని మాధవ నగర్ వద్ద ఎక్సైజ్ పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో ఎక్సైజ్ పోలీసులను చూసిన గంజాయి స్మగ్లింగ్ ముఠా సభ్యులు పారిపోయేందుకు ప్రయత్నించగా దీంతో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య వారిని పట్టుకునే ప్రయత్నంలో గంజాయి ముఠా సభ్యులు తమ కారుతో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను ఢీకొట్టడం తో ఆమె తీవ్రంగా గాయపడ్డారని ఎనిమిది రోజులపాటు సౌమ్య ఆసుపత్రి లో మృత్యువుతో పోరాడి విధి నిర్వహణలో అసాధారణ తెగువ ప్రదర్శించి అసువులు బాసిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. పోలీసులకే రక్షణ లేనప్పుడు సామాన్య ప్రజల



పరిస్థితి ఏంటని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారులను ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ విచ్చలవిడిగా సిటీ నుండి గ్రామాల వరకు గంజాయి డ్రగ్స్ విస్తరించిందని రాష్ట్ర ప్రభుత్వం పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని ఆయన అన్నారు. రెండు నెలల క్రితం చర్లపల్లి లో కెమికల్ కంపెనీ పేరుతో డ్రగ్స్ ను తయారు చేస్తూ విదేశాలకు పంపిస్తున్న పరిస్థితి ఉందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ గంజాయి పై స్పెషల్ వింగ్లను ఏర్పాటు చేసి ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలి వెంటనే కానిస్టేబుల్ సౌమ్య మృతికి కారణమైన గంజాయి స్మగ్లర్లను కఠినంగా శిక్షించాలి. ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ నాయకులు మాదాసు రావణ్, గద్దపాటి రఘువరన్, నాగయ్య, అశోక్, శివ,అదిల్, తరుణ్, కార్తీక్, వేణు, నవీన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో సమస్యలు లేకుండా చేయడమే ప్రధాన లక్ష్యం .. సర్పంచ్ లావణ్య మధుసూదన్ రెడ్డి

**నూతనకల్, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):**

ప్రజాబాట కార్యక్రమంతో గ్రామంలో ఉన్న సమస్యలను పూర్తిగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ చురుకంటి లావణ్య మధుసూదన్ రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దనేమిల గ్రామంలో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించి గ్రామంలో శిథిలా వ్యవస్థలో ఉన్న స్తంభాలను లూస్ కనెక్షన్ ఉన్నటువంటి వైర్లను పరిశీలించి స్మశాన వాటికలో 11/33 కనెక్షన్ కొరకు విద్యుత్ సిబ్బందిని కోరగా వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. గ్రామంలో ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తెచ్చినట్లయితే పూర్తి స్థాయిలో సమస్యలు పరిష్కరించి గ్రామాన్ని ప్రగతి పదంలో ఉంచుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వల్లమల్ల నరేష్, వార్డు సభ్యులు చిప్పలపల్లి రాంబాబు, శ్రావణ్ కుమార్, చింతమల్ల నగేష్, మొగులూరు సంధ్యారాణి, గుర్రం అనసూయ, బొల్కా సుమతి, బోల్క చంద్రయ్య, మల్లయ్య గ్రామ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..




## పోచంపల్లి మున్సిపల్ పోరు హాట్‌హాట్.. బరిలో 40 మంది



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి):**

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ మంగళవారం ముగిసింది. ఎన్నికల అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి మొత్తం 84 నామినేషన్లు దాఖల య్యాయి. వీటిలో 25 నామినేషన్లు ఒకే అభ్యర్థులు రెండుసార్లు సమర్పించినవిగా స్క్రూటినీలో గుర్తించారని అధికారులు తెలిపారు. నామినేషన్ల పరిశీలన అనంతరం వాస్తవంగా ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల సంఖ్య 59గా తేలింది. ఉపసంహరణ గడువు ముగిసేలోగా మొత్తం 19 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారని తెలిపారు. దీంతో మున్సిపాలిటీలోని 13 వార్డులకు గాను ప్రస్తుతం 40 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో కొనసాగుతున్నారని మున్సిపల్ కమిషనర్ కె. అంజన్ రెడ్డి తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ పూర్తికావడంతో, ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆయన పేర్కొన్నారు.

## ముగిసిన నామినేషన్ల ఉపసంహరణల పర్వం

**48 వార్డులకు గాను బరిలో 193 మంది**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 03,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మున్సిపాలిటీ ఎన్నికల పక్రియలో మంగళవారం నామినేషన్లఉపసంహారణల పర్వం ముగిసింది. ఉపసంహారణల సందర్భంగా నామినేషన్ కేంద్రాల వద్ద కోలాహలం నెలకొంది. బి ఫారం కోసం కొందరు అభ్యర్థులు, అనుచరులు ఉత్కంఠతో ఎదురు చూశారు. మున్సిపాలిటీలోని 48 వార్డులకు గాను 328 మంది అభ్యర్థులు 507 నామినేషన్లు దాఖలు చేయగా, మంగళవారం మూడు గంటలకు నామినేషన్ల గడువు ముగియడంతో ఫైనల్ గా మిగిలిన అభ్యర్థుల వివరాలను అధికారులు వెల్లడించారు.వారిలో
కాంగ్రెస్ నుండి -47,
బిఆర్ఎస్ నుండి - 42,
బిజెపి నుండి -28,
సిపిఎం నుండి - 6,
ఆమ్ఆద్మీ పార్టీ నుండి- 5,బీఎస్పీ నుండి -2,
ఏ ఐ ఎంఐఎం నుండి- 1,
ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుండి -2,
జనసేన నుండి -2,
రిజిస్టర్డ్ పార్టీల నుండి -6,కాగా స్వతంత్ర అభ్యర్థులు గా 52 మంది మొత్తం అభ్యర్థులు 193 మంది బరిలో నిలిచారు. స్వతంత్ర అభ్యర్థులకు అధికారులు గుర్తులను కేటాయించారు.



# సేవలను గుర్తించి ఎమ్మెల్యే బీ--ఫామ్ ఇచ్చారు : చింతల సాయిలు - ఉమామహేశ్వరి

## - దమ్ముంటే ఒంటరిగా పోటీ చేసి గెలిచి చూపండి : పబ్బు రాజు గౌడ్





చౌటుప్పల్, ఫిబ్రవరి 3 (చౌటుప్పల్, ఫిబ్రవరి 3: కాంగ్రెస్ పార్టీ నుంచి బీ--ఫామ్ అందకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై తాత్కాలికంగా బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లి బీ--ఫామ్ తీసుకున్న విషయం నిజమేనని 17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి వెల్లడించారు. మంగళవారం చౌటుప్పల్‌లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వ్యక్తిగత కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ఈ విషయాన్ని స్పష్టం చేశారు. తాను కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఏళ్లుగా నిబద్ధతతో పనిచేశానని, పార్టీ కోసం సేవలందించినప్పటికీ బీ--ఫామ్ ఆలస్యం కావడంతో తీవ్ర ఆవేదనకు గురయ్యానని తెలిపారు. ఈ క్రమంలో తన టికెట్ అంశంపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని ఫోన్ ద్వారా మరోసారి సంప్రదించగా, తనకు తప్పకుండా న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారని చెప్పారు.ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్‌ను ఉపసంహరించుకోవడం జరిగిందని, పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ తరపున తనకే బీ--ఫామ్ కేటాయించారని ఉమామహేశ్వరి తెలిపారు. తాను కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నానని, పార్టీ అభివృద్ధి, వార్డు సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

### దమ్ముంటే ఒంటరిగా పోటీ చేయండి: పబ్బు రాజు గౌడ్

మున్సిపల్ ఎన్నికల్లో ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకోకుండా బీఆర్ఎస్ పార్టీ స్వతంత్రంగా పోటీ చేసి గెలిచి చూపించాలని మాజీ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పబ్బు రాజు గౌడ్ సవాల్ విసిరారు. బీజేపీతో పాటు ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి నోటికి అదుపు లేకుండా మాట్లాడటం సరికాదని విమర్శించారు.ప్రజల తీర్పును కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ గౌరవిస్తుందని, దమ్ముంటే చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి గెలిచి చూపాలని ఆయన సవాల్ చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని పబ్బు రాజు గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మోత్కూర్ బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులకు బీఫాంలు అందజేత



**మోత్కూరు ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీలో 12 వార్డుల్లో పోటీ చేసే కౌన్సిలర్ అభ్యర్థులను బీజేపీ ఖరారు చేసింది. వార్డుల అభ్యర్థులను ప్రకటించి అభ్యర్థులకు ఆ పార్టీ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ డాక్టర్ సమత బీఫామ్ లు అందజేశారు. 1వ వార్డు మోత్కూరు బ్రహ్మచారి, 2వ వార్డు పత్తి ఉమా పార్వతి, 3వ వార్డు బెల్లంకొండ ఆంజనేయులు, 4వ వార్డు దొంతరబోయిన ధనలక్ష్మి, 5వ వార్డు బద్దం నిషిత, 6వ వార్డు కందుకూరు నవనీత, 7వ వార్డు ఏశబోయిన రమణ, 8వ వార్డు ఎడ్ల రమాదేవి, 9వ వార్డు మరాటి విజయలక్ష్మి, 10వ వార్డు గొడుగు చంద్రమౌళి, 11వ వార్డు పోచం సోమయ్య, 12వ వార్డు మాదు సోమేశ్వరిలకు బీఫామ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య, జిల్లా సీనియర్ నాయకులు కొనతం నాగార్జున రెడ్డి, గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్ రెడ్డి, కూరాకుల వెంకన్న, మోత్కూరు, అడ్డగూడూరు అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, సైదులు, సత్యనారాయణ, మధు తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ లోకి బస్సులు రావాలని గ్రామస్థుల ఆందోళనః

నిడమనూరు,ఫిబ్రవరి 03(ప్రజాజ్యోతి):నిడమనూరు ఆర్టీసీ బస్టాండ్లోకి ఎక్స్ ప్రెస్ బస్సులు రాకపోవడాన్ని నిరసిస్తూ గ్రామస్థులు, ప్రయాణికులు రోడ్డుపై బస్సులను ఆపి నిరసన తెలిపారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా డ్రైవర్లు బస్సులను లోపలికి తీసుకురావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల బస్టాండ్లలో వేచి ఉండే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

# మోటార్ సైకిల్ దొంగతనాల ముఠాను అరెస్టు చేసిన నల్లగొండ జిల్లా పోలీసులు

## నిందితుల వద్ద నుండి సుమారు రూ.7,00,000/- విలువైన 8 మోటార్ సైకిళ్ళు, 4 స్మార్ట్ ఫోన్లు స్వాధీనం

## అడిషనల్ ఎస్పీ రమేష్




**నల్లగొండ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి )**

నల్లగొండ జిల్లా కేతేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను కేతేపల్లి పోలీసులు విజయవంతంగా అరెస్టు చేసి, వారి వద్ద నుంచి సుమారు రూ.7,00,000/- విలువైన 8 మోటార్ సైకిళ్లు మరియు 4 స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను అడిషనల్ ఎస్పీ రమేష్ మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. గత సంవత్సరం డిసెంబర్ 30 న రాత్రి, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనికి చెందిన పల్లెం నరసయ్య తన యమహా ఆర్ వన్ ఫైవ్ మోటార్ సైకిల్ పై హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్తూ, కేతేపల్లి గ్రామం లోని సాయి కృష్ణ హోటల్ వద్ద రాత్రి సమయంలో నిద్ర రావడంతో హోటల్ ఆవరణలో బైక్ పార్క్ చేసి నిద్రించగా, మరుసటి రోజు తెల్లవారు జామున లేచి చూడగా బైక్ కనిపించకపోవడంతో కేతేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ దర్యాప్తులో భాగంగా, మంగళవారం తెల్లవారు జామున కొర్లపహాడ్ ఎక్స్ రోడ్ వద్ద విజయవాడ వైపు వెళ్లే వాహనాలను కేతేపల్లి ఎస్.ఐ, సిబ్బంది తనిఖీ చేస్తుండగా, రెండు మోటార్ సైకిళ్ల పై నలుగురు వ్యక్తులు విజయవాడ వైపు వస్తూ పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించగా, అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో ఇద్దరు బాల నేరస్తులు నల్లగొండలోని ప్రతీక్ రెడ్డి మెమోరియల్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్నారని, జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు. ఇక ఏ-1 పగిళ్ల శివ కుమార్ గతంలో జీడి మెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఒక హత్య కేసులో చర్లపల్లి జైలుకు వెళ్లగా, అక్కడ పరిచయమైన ఏ-2 అలుగలు వంశీ కృష్ణ తో కలిసి, కేతేపల్లి, నార్కట్‌పల్లి, సూర్యాపేట, కోదాడ, చౌటుప్పల్ హైదరాబాద్ లోని పెట్‌బషీర్‌బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 8 మోటార్ సైకిల్ దొంగతనాలు చేసినట్లు ఒప్పుకోగా స్వాధీనం చేసుకుని మంగళవారం రిమండుకి తరలించారు.



ఈ మోటార్ సైకిల్ దొంగతనాల కేసు ను డి.ఎస్.పి నల్లగొండ పర్యవేక్షణలో విజయవంతంగా ఛేదించిన సి.ఐ శాలిగౌరారం కొండల్ రెడ్డి,సి సీ ఎస్ సి.ఐ జితేందర్ రెడ్డి,ఎస్. ఐ విజయ్ కుమార్,కేతేపల్లి ఎస్.ఐ సతీష్, హెడ్ కానిస్టేబుల్ విష్ణు వర్ధనగిరి, వాహీద్, పుష్ప గిరి మరియు సిబ్బందిని అదనపు ఎస్.పి నల్లగొండ ప్రత్యేకంగా అభినందించారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించండి

**- ఎస్ ఐ సాయి ప్రశాంత్**

మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పట్టణ ప్రజలు సహకరించాలని హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలని తెలిపారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నందికొండ అభ్యర్థులకు బి-ఫామ్ ల పంపిణీ

**విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులకు దిశా నిర్దేశం**

**ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి**



**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ పరిధిలోని నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల సందర్భంగా మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కుందురు జయవీర్ రెడ్డి అధికారికంగా పార్టీ అభ్యర్థులకు బి-ఫామ్‌లను అందజేశారు అభ్యర్థులందరూ సమన్వయంతో పనిచేసి పార్టీ జెండాను ఎగురవేయాలని ఆయన ఈ సందర్భంగా అభ్యర్థులకు ఆకాంక్షించారు మున్సిపాలిటీలోని వివిధ వార్డుల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితాను ఎమ్మెల్యే విడుదల చేశారు,1యాడికి నాగమల్లేశ్వరి 2 నటువ నరేంద్రర్ 3 గొడవర్తి రాజా ప్రసాద్ 4 మంద గౌతమి 5 పామర్థు పొనుగోటి బాబురావు 6 ఆంగోత్ చందులాల్ 7 మైలపల్లి జానకి 8 దేవుళ్ళ శివపార్వతి 9 ఇర్ల రామకృష్ణ 10 వి వినీష 11 పగడాల నాగరాజు 12 మానస స్వర్ణ వీరితో పాటు పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని వెల్లడించారు,బి-ఫామ్‌ల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులను,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు నందికొండ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధే మన లక్ష్యమని,ఓటర్లను కలిసి వారి సమస్యలను తెలుసుకోవాలని అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు, కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేసి ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పార్టీ ముఖ్య నేతలు, కౌన్సిలర్ ాల్గొన్నారు.

# కాంగ్రెస్ నమ్మకద్రోహం.. దశాబ్దాల సేవకు దక్కని గుర్తింపు!

**కోదాడ మున్సిపాలిటీ 17వ వార్డులో పత్తిపాక కృష్ణ ఆవేదన**

**కోదాడ రూరల్.ఫిబ్రవరి 3( ప్రజాజ్యోతి )**

కోదాడ మున్సిపాలిటీ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ కోసం దశాబ్దాలుగా వెన్నెముకలా నిలిచిన నిబద్ధత గల కార్యకర్తలకు నేడు తీవ్ర అన్యాయం జరుగుతోందని 17వ వార్డు సీనియర్ నాయకులు పత్తిపాక కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీని నమ్ముకుని దశాబ్దాల కాలంగా కష్టపడితే, నేడు టికెట్ కేటాయింపులో పార్టీ అవలంబించిన తీరు తనను మానసిక క్షోభకు గురిచేసిందని ఆయన పేర్కొన్నారు.



క్రమశిక్షణే శాపమైందా

గత మున్సిపల్ ఎన్నికల్లో ఉత్తంకుమార్ రెడ్డి పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు, కాంగ్రెస్ బలపరిచిన సీపీఐ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయడం నేడు తనకు శాపంగా మారిందని కృష్ణ ఆవేదన చెందారు. ఆనాడు బీఆర్ఎస్ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేయడమే తాను చేసిన నేరమా? అని ప్రశ్నించారు.

వలస నాయకులకే ప్రాధాన్యత:

మాటలు విని, దశాబ్దాలుగా పార్టీ జెండా మోసిన వారికి టికెట్ నిరాకరించడం ఎంతవరకు న్యాయమని ఆయన నిలదీశారు. నాడు కాంగ్రెస్ ఓటమికి కారకులైన వారికే నేడు ప్రాధాన్యత ఇవ్వడం పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధమని మండిపడ్డారు. పార్టీ కోసం ప్రాణాలర్పించే కాదని, పక్క పార్టీల నుంచి వచ్చిన వారికి, ఓడిపోయిన వారికి రెడ్ కార్పెట్ పరచడం వల్ల అసలైన కాంగ్రెస్ కార్యకర్తలు నైతికంగా దెబ్బతింటున్నారని ఆయన హెచ్చరించారు.తక్షణమే పార్టీ అధిష్టానం జోక్యం చేసుకుని, 17వ వార్డులో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని, నిబద్ధత గల కార్యకర్తలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అభ్యర్థులకు బీ-ఫామ్ లు అందజేసిన నోముల భగత్

**బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి**

**మాజీ ఎమ్మెల్యే భగత్ కుమార్ పిలుపు**



**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి**

నందికొండ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థులకు బి ఫామ్ లను అందజేసిన మాజీ శాసనసభ్యులు నోముల భగత్, మంగళవారం నాగార్జునసాగర్ నందికొండ మునిసిపాలిటీలో మాజీ ఎమ్మెల్యే పార్టీ అభ్యర్థులకు అధికారికంగా బీ-ఫామ్ లను అందజేసి,అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ అభ్యర్థులు ప్రతి ఒక్కరు మన ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను ఇంటింటికీ తీసుకెళ్లి,ప్రజల ఆశీస్సులు పొందాలని అభ్యర్థులకు సూచించారు, కార్యకర్తలు,నాయకులు సమన్వయంతో పనిచేసి బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు, మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల నుండి పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు 1 పమ్మి శ్రావణి రెడ్డి (జనార్దన్ రెడ్డి) 2 మొహ్మద్ ఘని 3పుట్టపాక హర్ష వర్ధన్ 4 యనమల అన్నపూర్ణ (విజయ్) 5 లింగాల పెద్దులు 6సపావత్ చంద్రమౌళి నాయక్ 7 సయ్యద్ షాహెదా బేగం (అబ్దుల్ ఖాదర్) 8 నకిరేకంటి రమణమ్మ (సైదులు) 9 బత్తుల శేఖర్ బాబు 10 కొడ సరోజ (నూకరాజు) 11 హిరేకార్ రమేష్ జి 12 ఎర్ర మంజు శ్రీ,బరిలో ఉన్నారు,బీ-ఫామ్‌లు అందుకున్న అనంతరం అభ్యర్థులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అవకాశం కల్పించిన కేసీఆర్,కేటీఆర్ మరియు నోముల భగత్ కుమార్,కృతజ్ఞతలు తెలిపారు,వార్డుల అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తామని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆశీర్వదించి గెలిపిస్తే డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

**కాంగ్రెస్ అభ్యర్థి అయితగాని రాధ స్వామి గౌడ్**

**7వ డివిజన్ ను అభివృద్ధి చేయడానికి మీ ముందుకు వస్తున్న**

**నల్గొండ జనవరి 3(ప్రజా జ్యోతి)**





నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం లో భాగంగా ఏడో వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి అయితగాని రాధా స్వామి గౌడ్ గడపగడప విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదల సంక్షేమం,అభివృద్ధి కోసం ప్రజల కొరకు ప్రజా సమస్యల కొరకు ప్రజలతో మమేకమై చివరి శ్వాస వరకు పనిచేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశీర్వాదంతో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు పై ఓటు వేసి గెలిపియాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నూనె రవీందర్ ఖయ్యూం బాబా, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధికి యువ నాయకత్వం మార్గదర్శకం

**మునగాల, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):**

గ్రామ అభివృద్ధి లక్ష్యంగా దృఢమైన అడుగులు వేస్తూ, యువ ఆలోచనలతో "అభివృద్ధి" అనే పదానికి సార్థకతను ఇస్తున్న గ్రామంగా నారాయణ గూడెం నిలుస్తోంది. ఒక గ్రామం ఎలా మారాలి? నాయకత్వం ఎలా ఉండాలి? యువత రాజకీయాల్లోకి వస్తే మార్పు ఎలా కనిపిస్తుంది? అనే ప్రశ్నలకు ఈ గ్రామం ప్రత్యక్ష సమాధానంగా నిలుస్తోంది."యువత రాజకీయాల్లోకి రావాలి" అనే మాటను నినాదంగా కాకుండా కార్యాచరణగా చూపిస్తూ, యువ సర్పంచ్ కాంపాటి వెంకటేశ్వర్లు నాయకత్వంలో నారాయణ గూడెం గ్రామం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్తోంది. గ్రామ ప్రజల సమస్యలను దగ్గరగా అర్థం చేసుకుని, వాటికి తగిన ప్రణాళికలు రూపొందించి, అమలులో క్రమశిక్షణ పాటించడం ఆయన నాయకత్వానికి ప్రత్యేకత.గ్రామ స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి, రహదారుల మెరుగుదల, తాగునీటి సదుపాయాల విస్తరణ, విద్యుత్ మరియు వీధి వెలుగుల సౌకర్యాలు, పచ్చదనం పెంపు కోసం మొక్కలు నాటడం, చెత్త నిర్వహణలో క్రమబద్ధత --- ఇవన్నీ నారాయణ గూడెం గ్రామంలో కనిపిస్తున్న అభివృద్ధి దృశ్యాలు. పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు అవసరమైన వసతులు, యువతకు ప్రోత్సాహం, మహిళల భాగస్వామ్యం వంటి ప్రతి రంగంలో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కృషి జరుగుతోంది.నాయకత్వం అంటే కేవలం పదవి కాదు, బాధ్యత అని నమ్ముతూ ప్రజలతో కలసి గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తున్న సర్పంచ్ కాంపాటి వెంకటేశ్వర్లు గ్రామ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారు. ప్రజల సమస్యలకు వెంటనే స్పందించడం, గ్రామ సభల ద్వారా అభిప్రాయాలను తెలుసుకోవడం, పారదర్శక పాలనకు కట్టుబడి ఉండటం ఆయన పని తీరు. నారాయణ గూడెం ఇప్పుడు అభివృద్ధి దిశగా ఆదర్శ గ్రామంగా నిలుస్తోంది. యువ నాయకత్వం ఉంటే గ్రామాలు ఎలా మారుతాయో, అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందో చూపిస్తున్న ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచింది. యువ శక్తి, మంచి ఆలోచనలు, నిబద్ధత గల నాయకత్వం ఉంటే గ్రామ అభివృద్ధి అనివార్యమనే సందేశాన్ని ఈ గ్రామం అందిస్తోంది. యువతకు మార్గదర్శిగా నిలుస్తున్న యువ సర్పంచ్ కాంపాటి వెంకటేశ్వర్లు కి గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.



# 6 వ డివిజన్లో బిజేపీ జోరు ... ఇంటింటి కి నూకల శ్రీదేవి వెంకటనారాయణ రెడ్డి

### నాయకురాలుగా కాదు సేవకురాలుగా మీ ముందుకు వస్తున్న



**నల్గొండ జనవరి 3 (ప్రజా జ్యోతి)**

నల్లగొండ మున్సిపల్ ఎన్నిక ల ప్రచారం లో భాగంగా ఆరో వ డివిజన్లో బిజెపి అభ్యర్థి నూకల శ్రీదేవి వెంకటనారాయణ రెడ్డి పర్యటించారు. గడపగడప కు వెళ్ళి కమలం పువ్వు గుర్తు కు వోటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఒక్కసారి ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ డివిజన్ లోని సమస్యలను పరిష్కరిస్తానని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జోగు అంజయ్య తిరుమల మహేష్ గుండగోని శ్రీనివాస్, లోడిద సాయి, కొరివి శంకర్ బండ పులకరం శంకర్ మధుకర్ రెడ్డి వెంకన్న లక్ష్మి పద్మ స్రవంతి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్‌కు ఝులకిచ్చి... స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన పొదిల వెంకన్న..!

### రెండు బీఫాం లు కావాలనడంతో నిరాకరించిన అధిష్టానం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 03,( ప్రజాజ్యోతి ):
నామినేషన్ ఉపసంహరణ చివరి రోజు అధికార కాంగ్రెస్ పార్టీకి జలక్ ఇచ్చారు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పొదిల వెంకన్న. గత ఎన్నికల్లో 26,40వ,వార్డుల నుండి తన తల్లి, చిన్నమ్మలను బరిలో నిలిపి అప్పటి అధికార పార్టీ బిఆర్ఎస్ చెందిన బలమైన అభ్యర్థులపై గెలుపొందారు. తిరిగి ఈసారి కూడా ఆ రెండు రిజర్వేషన్లు బిసి జనరల్ కావడంతో 26వ వార్డులో తాను, 40 వ వార్డులో తన కుమారుడ్ని బరిలో దింపేందుకుగాను నామినేషన్లు దాఖలు చేశారు. కాగా చివరి వరకు పార్టీ నుండి రెండు బి ఫాములు వచ్చేందుకు ప్రయత్నాలు చేసినప్పటికీ, ఉపసంహరణల చివరి రోజు అధిష్టానం కేవలం 26 వార్డులో వెంకన్నకు ఒకటే బీఫామ్ అందజేయగా, దానిని నిరాకరించిన వెంకన్న 26,40 రెండు వార్డులలో స్వతంత్ర అభ్యర్థుల గానే ఉంటామంటూ పేర్కొనడంతో కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. 48 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులుగా 47 మంది ఉన్నట్లు అధికారులు ధ్రువీకరించాల్సి వచ్చింది.

# రీ--సర్వేతో భూ వివాదాలకు చెక్

### రైతులకు స్పష్టమైన హక్కులు

### ఆర్డీవో శ్రీనివాసులు



**గరిడేపల్లి, ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలకు రీ--సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆర్డీవో శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఆర్ ఓ ఆర్ యాక్ట్ (భూ భారతి) --2024 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూముల రీ--సర్వే పైలట్ ప్రాజెక్టులో భాగంగా గరిడేపల్లి జమండలం గానుగబండ గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జఅవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ, రీ--సర్వే పూర్తయితే భూ రికార్డులు శుద్ధి చెంది రైతులకు స్పష్టమైన హక్కులు లభిస్తాయని తెలిపారు. భూములపై ఉన్న అనేక ఏళ్ల వివాదాలకు ఈ రీ--సర్వేతో పూర్తి స్థాయిలో పరిష్కారం వస్తుందన్నారు.రీ--సర్వే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, క్రమబద్ధంగా అమలు చేస్తామని తెలిపారు.ముందుగా గ్రామ సరిహద్దులను ఖరారు చేసి, అనంతరం ప్రభుత్వ భూముల సర్వే,ఆ తర్వాత రైతుల పట్టా భూముల సర్వే చేపడతామని వివరించారు.ప్రతి దశలో రైతులకు పూర్తి సమాచారం అందిస్తామని చెప్పారు.రీ--సర్వే విజయవంతానికి రైతుల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్న ఆయన,అధికారులు సూచించిన విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వే డివిజనల్ ఇన్‌స్పెక్టర్ వంశీ,తహసీల్దార్ స్రవంతి,మండల సర్వేయర్ భాస్కర్,మండల గిర్దవర్ ప్రవీణ్, రాంబాబు,కృష్ణవేణి,గానుగబండ సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్య,కొండాయిగూడెం సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి,గ్రామ పాలన అధికారులు,రెవెన్యూ అధికారులు,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రంప్‌కు ధన్యవాదాలు తెలిపిన ప్రధాని మోదీ

### 140 కోట్ల మంది భారతీయుల తరపున కృతజ్ఞతలు

### భారత ఉత్పత్తులపై పన్ను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గింపు

### రష్యా ఆయిల్‌కు స్వస్తి.. అమెరికా చమురుకు ఓకే

### అమెరికా నుంచి 500 బిలియన్ డాలర్ల కొనుగోళ్లకు భారత్ హామీ

### మోదీ-ట్రంప్ మధ్య 30 నిమిషాల కీలక ఫోన్ కాల్

**హైదరాబాద్**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పట్ల తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. భారత వస్తువులపై దిగుమతి సుంకాలను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించిన నిమిషాల వ్యవధిలోనే ప్రధాని మోదీ స్పందించారు. 140 కోట్ల మంది భారతీయుల తరపున ట్రంప్‌కు 'బిగ్ థాంక్స్' చెబుతూ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు."నా ప్రియ మిత్రుడు అధ్యక్షుడు ట్రంప్‌తో ఈ రోజు మాట్లాడటం చాలా సంతోషంగా ఉంది. మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులపై సుంకం 18 శాతానికి తగ్గడం గొప్ప విషయం. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు, ప్రజాస్వామ్య దేశాలు కలిసి పనిచేస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం కోసం ట్రంప్ నాయకత్వం ఎంతో కీలకం. ఆయన శాంతి ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతు ఇస్తుంది" అని ప్రధాని పేర్కొన్నారు.ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో ఈ ఒప్పందానికి సంబంధించిన ఆసక్తికర వివరాలను పంచుకున్నారుచమురు దౌత్యం: భారత్ ఇకపై రష్యా నుంచి చమురు కొనదు. దానికి బదులుగా అమెరికా, వెనిజువెలా నుంచి భారీగా ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటుంది. దీనివల్ల రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగిసే అవకాశం ఉందని ట్రంప్ భావిస్తున్నారు.భారీ కొనుగోళ్లు: అమెరికా నుంచి బొగ్గు, గ్యాస్, టెక్నాలజీ, వ్యవసాయ ఉత్పత్తులు సహా మొత్తం 500 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను భారత్ కొనుగోలు చేయనుంది.

టారిఫ్ బెనిఫిట్: రష్యా ఆయిల్‌ను కొంటున్నందుకు భారత్‌పై గతంలో విధించిన అదనపు 25 శాతం శిక్షాత్మక పన్నును ట్రంప్ పూర్తిగా రద్దు చేశారు.

సుంకాల ప్రయాణం: గతేడాది నుంచి ఇప్పటివరకు..

ఏప్రిల్ 2, 2025: భారత్‌పై 26 శాతం 'రెసిప్రోకల్ టారిఫ్' విధింపు.

ఏప్రిల్ 10, 2025: 90 రోజుల పాటు సుంకాలపై స్టే.

జూలై 31, 2025: రష్యా ఆయిల్ కొనుగోలుపై ఆగ్రహించిన ట్రంప్.. 25 శాతం పన్ను విధింపు.

ఆగస్టు 7, 2025: రష్యా నుంచి చమురు ఆపనందుకు సుంకాన్ని ఏకంగా 50 శాతానికి పెంపు (అమెరికా భాగస్వాముల్లో భారత్‌కే అత్యధిక పన్ను).

ఫిబ్రవరి 2, 2026: తాజా ఒప్పందం ప్రకారం సుంకం 18 శాతానికి తగ్గింపు.

అమెరికా-భారత వ్యూహాత్మక భాగస్వామ్య వేదిక ఈ ఒప్పందాన్ని "చారిత్రాత్మక తొలి అడుగు"గా అభివర్ణించింది. ఈ నిర్ణయంతో అమెరికా మార్కెట్‌లో భారతీ య టెక్స్‌టైల్స్, జెమ్స్, జువెలరీ, ఇంజనీరింగ్ వస్తువులకు డిమాండ్ భారీగా పెరగనుంది. రష్యా నుంచి ఆయిల్ ఆగిపోతే దేశీయ మార్కెట్‌లో ఇంధన ధరలు పెరగకుండా, అమెరికా నుంచి తక్కువ ధరకే క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకునేలా ప్రభుత్వం చర్చలు జరుపుతోంది.

# మంత్రి పొన్నం బావమరిదికి 'హ్యాండ్' ఇచ్చిన కాంగ్రెస్!

### పెద్ది నవీన్ కుమార్ గౌడ్‌కు దక్కని టికెట్

### అడ్డుపడ్డ 'స్థానికేతర' నినాదం

### పొన్నం, మహేశ్ గౌడ్ ప్రయత్నాలు విఫలం

### రెబల్‌గా బరిలోకి దిగే ఛాన్స్!

**హైదరాబాద్,**

జనగామ మున్సిపల్ ఎన్నికల బరిలో నిలవాలనుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ బావమరిది పెద్ది నవీన్ కుమార్ గౌడ్‌కు చుక్కెదురైంది. 6వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి, మున్సిపల్ ఛైర్మన్ పీఠం దక్కించుకోవాలని ఆయన వేసిన ప్లాన్ తలకిందులైంది. సోమవారం విడుదలైన అభ్యర్థుల తుది జాబితాలో నవీన్ పేరు లేకపోవడంతో ఆయన అనుచరులు షాక్‌కు గురయ్యారు.మంత్రి పొన్నం ప్రభాకర్ భార్యకు తమ్ముడైన నవీన్ కోసం స్వయంగా మంత్రి, టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గట్టిగానే ప్రయత్నించినట్లు సమాచారం. అయితే, నవీన్ 'స్థానికేతరుడు' (హనుమకొండకు చెందిన వ్యక్తి) అంటూ స్థానిక కాంగ్రెస్ నేతలు తీవ్రంగా అభ్యంతరం చెప్పారు.